VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 207 | విజయవాడ 4—11—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-00
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

పోర్చుగల్‌కు పూర్తి సహకారం
కర్నాల్‌కు పొర్గోర్నీ హామీ

మాస్కో, నవంబరు 3

పోర్చుగల్ ఆర్థిక సమస్యల పరిష్కారానికి అన్ని రకాల సాయం అందించేందుకు సోవియట్ అధ్యక్షుడు పొర్గోర్నీ హామీ యిచ్చారని టాస్ తెలిపింది. పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్గ సభ్యుడైన అల్వారో కన్సాల్ నాయకత్వాన వచ్చిన ప్రతినిధి వర్గంతో క్రెమ్లిన్‌లో పొర్గోర్నీ జరిపిన చర్చలు జరిపారు. అక్టోబరు 29 నుండి నేటి వరకూ కన్సాల్ ప్రభృతులు ఇక్కడ వర్యటించారు.

ఇవిలోకం

"ఇలాంటివి పుట్టుకొనే అలవాటు లేదనుకోకండి, అయిన్నా, మీరిస్తున్నారు గాబట్టి పుట్టుకొస్తుంటడం నా ధర్మం"

దాళ్వా పంట అధికోత్పత్తికి కృషి

విజయవాడ, నవంబరు 3

స్థానిక పటా కలెక్టర్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాగార్జున సాగర్‌లో వున్న జలాలను పూర్తిగా వినియోగించుకొని దాళ్వా పంటలో అధికోత్పత్తి సాధించేందుకు అన్ని విధాల కృషి జేయవలసిందిగా ప్రభుత్వం ప్రోత్సహించిన్నది, ఆదేశించాడు ఈ సందర్భంలో రాష్ట్రానికి మరింతగా ఎరువుల సరఫరా చేయవలసిన అవసరాలను కేంద్రం గుర్తించిందని, ఎరువులకు ఎట్టి లోటూ ఉండదని ఆయన హామీ యిచ్చారు

ఎరువుల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె కోటయ్యరావు అధ్యక్షత వహిస్తూ కలెక్టర్లు ఎస్తున్న కార్యక్రమాల అమలును శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మార్పులను సూచించాలని కోరాడు

నల్గొండ, గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ కుమారస్వామిరెడ్డి, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్, గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ నారాయణ్, తమ అనుభవాలను, కృషిని వివరించారు

కౌలుత వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు

వ్యవసాయశాఖ డైరక్టరు శ్రీ వీరరాఘవన్ కృతజ్ఞతలు తెలియ చేసారు

రహదారుల మంత్రి శ్రీ కనుమోలు వెంకట్రావు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావులు సమావేశానికి హాజరైన వారిలో వున్నారు.

జగజీవన్‌రాం రోమ్ పయనం

న్యూఢిల్లీ, నవంబర్ 3

రోమ్‌లో జరిగే ప్రపంచ ఆహార మహాసభలో పాల్గొనడానికై వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం గత రాత్రి ఐరులుదేరి వెళ్ళారు

మితవాదకుట్రలకువ్యతిరేకంగా ఢిల్లీలో బ్రహ్మాండమైనప్రదర్శన

కాంగ్రెసు - కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, నవంబరు 3

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనే మితవాద అభివృద్ధి నిరోధక కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన నేడిక్కడ వేలాది మందితో బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో తండలాది సంఖ్యలో బహిరంగసభ జరిగాయి రిక్షాలు, ఆటో రిక్షాలు టాంగాలు, పార్టీ నాయకులు జాట్ వెనుక రెండు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల జెండాల జెబూని దిక్కులు పిక్కటిల్లే నినాదాలచేస్తూ ముందుకు సాగారు.

"పాసిజం నశించాలి" ఢిల్లీలో బిందీ జరగదని జయప్రకాశ్‌తో చెప్పండి", కానున్న సభలు రద్దుకుమమతించరాదు అని ప్రదర్శకులు నినాదాలుచేశారు

పాత ఢిల్లీప్రధానవీధులలో మూడుగంటల ప్రదర్శన అనంతరం పూరేగింపు గాంధీ మైదానానికు చేరుకున్నది

శపథం

అక్కడ జరిగిన బహిరంగసభలో మితవాద అభివృద్ధి నిరోధక కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించాలని శపథం తీసుకొనటం జరిగింది.

జయప్రకాశ్‌నారాయణ్ ఉద్యమానికి కొద్దాటుగా రేపు ఢిల్లీలో బంద్ నిర్వహించాలనే జనసంఘ్ తదితర పార్టీల ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రజా విప్రాయాన్ని సమీకరించేందుకు ఈరోజు ప్రదర్శన, కార్నొరేషన్ జనసంఘ్ సభ్యులున్నారు. కనిపించకుండా వున్న మరికొంతమంది జనసంఘ్ నాయకుల కొరకు పోలీసులు వెదుకుతున్నారు

ముందు జాగ్రత్త చర్యలు దృష్ట్యా ఈ అరెస్టులు జరిగినట్లు తెలియవచ్చింది. నగరంలో మరో 600 మంది సంఘ విద్రోహులను కూడా పోలీసులు అరెస్టుచేశారు

ఢిల్లీ యూనివర్శిటీ మూత

రేపటి బంద్ దృష్ట్యా ఢిల్లీ యూనివర్శిటీని కాలేజీలను మూసివేశారు.

రేపు జరగవలసిన పరీక్షలను కూడా వాయిదా వేసినట్లు, పరీక్షలు తిరిగి జరిగే తేదీ తర్వాత ప్రకటించబడు జరుగుతుందని యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు

అయితే యూనివర్శిటీ కార్యాలయాలు రేపు పనిచేస్తాయి

వాజపేయి దేశ్‌ముఖ్ పాట్నా పయనం

బీహార్ ప్రభుత్వం మూడు రోజుల క్రితం అఖిల భారత జనసంఘ్ నాయకులు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్‌పై విధించిన బహిష్కరణ వుత్తర్వులను ధిక్కరించి పాట్నాలో ప్రవేశించడానికై శ్రీ దేశ్‌ముఖ్ నేడు ఢిల్లీ నుండి పాట్నాకు విమానంలో బయలుదేరి వెళ్ళారు

ఆయన పాట్నాలో శాసనసభ భవనం ముందు మంత్రుల నివాస గృహాలముందు జరిగే ఘెరావో కార్యక్రమంలో పాల్గొంటారని జనసంఘ్ కార్యాలయం ప్రకటించింది

బీహార్‌లో గట్టి భద్రతా చర్యలు

పాట్నా, నవంబరు 3

శ్రీ జయప్రకాశ్ పిలుపు మేరకు రేపు జరగనున్న ప్రదర్శనలు, ఘెరావ్ దృష్ట్యా బీహార్ రాష్ట్రప్రభుత్వం గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు.

పాట్నా నగరంలో అయిదు వందల సాయుధ పోలీసు బృందాలను సిద్ధంచేశారు.

మొత్తం నగరాన్ని 10 గస్తీ మండలాలుగా విభజించారు ప్రతి మండలంలోనూ సాయుధ దళాలకు వారికి అవేశించడానికి సీనియర్ ఆఫీసర్లను నియమించారు

అన్ని పోలీసు స్టేషన్లవద్ద మేజిస్ట్రేట్లను సాయుధ దళాలను సిద్ధంగా వుంచారు

గంగానదిపై కూడా నేటి మంచే గస్తీ కార్యక్రమాలు ఉధృతం చేశామని సీనియర్ అధికారి ఒకరు అన్నారు

వాణిజ్యప్రదేశాలు ఆఫీసులవద్ద, కేంద్ర ప్రభుత్వ భవనాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు రాష్ట్రప్రభుత్వ ఆఫీసులు, సచివాలయాలు మంత్రులు లెజిస్లేటర్లుఉన్న నివాసగృహాలవద్ద గట్టిపోలీసు పహరాన్ని నిర్మించారు వీటికి తోడుగా అనేక కేంద్రాల వద్ద కణాలమీద రంగంలోకి దూకడానికి సిద్ధంగావుండే పోలీసుదళాలనుసిద్ధంగాచేశారు

పాట్నాలోని పోలీసు కంట్రోల్‌రూమ్ రేపు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తుందని ఆ అధికారి అన్నారు

ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, నవంబరు 3

ఎటువంటి పరిస్థితులలోను ప్రభుత్వ కార్యక్రమాలు దెబ్బతినటానికి అనుమతింపబడం జరగదని, అందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనటం జరిగిందని బీహార్ ముఖ్యమంత్రి శ్రీఅబ్దుల్ గఫూర్ నేడిక్కడ అన్నారు

రేపు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఏమి చేస్తారో నాకు తెలియదు అయితే ప్రభుత్వ పని నిలిచిపోయేందుకు అనుమతించను అని శ్రీ గఫూర్ స్పష్టంచేశారు

శాంతియుత ప్రదర్శన చేసే హక్కును ఎలా నిరాకరిస్తారు అని విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ 'రేపటి ప్రదర్శన మామూలుగా జరిగే సాధారణ ప్రదర్శన కాదు ప్రదర్శకులు నినాదాలు చేసుకుంటూ వచ్చి కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేసి తిరిగి వెళ్ళే సాధారణప్రదర్శనకాదు.దేనటిది, మొత్తం ప్రభుత్వ కార్యకలాపాలన్నింటిని ప్రతిష్టంభన చేయాలని మంత్రుల కాపన సభ్యుల ఇండ్లను ఘెరావో చేయాలని భావిస్తున్నారు అటువంటి పత్రములను చట్టబద్ధ ప్రభుత్వ మేదీ లొంగదు అని అన్నారు

పాట్నాలో 144 సెక్షన్ క్రింద రక్షణ నిబంధనల క్రింద జారీ చేసిన ఉత్తర్వుల ఉల్లంఘనకు అనుమతివ్వరాదని ప్రభుత్వం అదేశాలను ఉంచిందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిని తీవ్రంగా శిక్షించటం జరుగుతుందని హెచ్చరించే కరపత్రాలను నగరంలో పంపిణీ చేయటంజరిగింది.

గత మూడురోజులుగా శాంతి భద్రతకు భంగం కలిగిస్తారనే అనుమానంపై రాష్ట్రప్రభుతా 1100 మందిని కస్టడిలోకి తీసుకొనటం జరిగింది

జయప్రకాశ్ పర్యటన

రేపటి కార్యక్రమాల సందర్భంగా శ్రీ జయప్రకాశ్ నగరంలో పర్యటించి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎం.ఎల్.ఏ. రాజీనామా

పాట్నా నవంబరు 3

బీహార్ ఎస్ ఎస్ పి సభ్యుడు శ్రీ గణేంద్ర ప్రసాద్ హిమాంశు నిన్న తమ శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు

రాష్ట్రంలో శాసనసభ్యత్వాలకు రాజీనామా చేసిన వారి సంఖ్య 36 కు పెరిగింది.

ఒకేరకమైన వేతన స్కేళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 3

ఉద్యోగులకు అందరకు, సహేతుకమైన ఒకేరకమైన వేతనస్కేళ్లు రూపొందించే కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం కేంద్రప్రభుత్వ రంగంలోని వివిధ సంస్థల సిబ్బంది వేతనవ్యవస్థలను నిశితంగా పరిశీలిస్తున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి.

కార్మిక మంత్రిత్వశాఖకు చెందిన వేతన విభాగం ఇటీవల 180 ప్రభుత్వరంగ సంస్థలకు ప్రశ్నావళి పత్రం పంపింది అందులో 70 సంస్థలు జవాబులే సమాధానాలు కూడా పంపాయి

సాధ్యమైనంత త్వరలో సమాధానాలు పంపకపోయినందిగా మిగిలిన సంస్థలకు కూడా విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆ వర్గాలు వెల్లడించాయి

ఎంపిక సంస్థల ఉద్యోగులకు చెల్లిస్తున్న మూల వేతనం కరువుభత్యం, కాంపెన్సేటరీ సిటీ అలవెన్సు ఇంటి అద్దె, రవాణా, బోనస్, ఓవర్ టైమ్ వగైరా అంశాలపై వేతన విభాగం సమాచారం సేకరించింది

ఈ వివరాలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వరంగ ఉద్యోగుల వేతనాల్లోని వ్యత్యాసాలను అంతనా వేస్తారు.

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు వాయిదా?

హైదరాబాద్, నవంబర్ 3

రాష్ట్రంలో డిసెంబరులో జరపతలపెట్టిన మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తోంది

ఓటర్ల జాబితాల తయారీ వార్డుల పునర్విభజన కార్యక్రమం ఇంకా పూర్తి కానందువల్ల ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈ వర్గాలు తెలిపాయి

తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరపాలనే విషయంపై ఎప్పుడు నిర్ణయం తీసుకోలేదని తెలుస్తున్నది

తిరువూరులో శ్రీ వెంకయ్యనిరవధిక నిరాహారదీక్ష

తిరువూరు, నవంబర్ 3

ఆర్ టి సి కార్మికుల అనిశ్చిత సమ్మెను పరిష్కారానికై ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా ప్రాంతి సహాయ కార్యదర్శి శ్రీ ఎసుపులేటి వెంకయ్య తిరువూరు డిపో ఎదుట నేటినుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు

కింది కోర్కెలను అధికారులు అంగీకరించాలని శ్రీ వెంకయ్య డిమాండ్ చేస్తున్నారు,

క్రమశిక్షణాచిలందనలు అమలుచేయాలి అధికార పరిధికిమించిన శిక్షలను స్వస్తి చెప్పాలి డ్యూటీచార్టులలో అవకతవకలు నివారించాలి జీతాలను, సర్వీసుల నిర్వహణ పరిస్థితులు మెరుగుపరచాలి గేట్ పాస్ పద్ధతి ప్రవేశపెట్టాలి డ్యూటీలూరీగా క్రేలు అమలుచేయాలి ఆర్ టి ఆర్ సి నిర్వహణ తీరు క్రమబద్ధంచేయాలి.

ప్రధానితో పి. వి. భేటీ

న్యూఢిల్లీ నవంబరు 3

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేడిక్కడ ప్రధాన మంత్రితో కలుసుకుని చర్చలు జరిపారు

బడా వ్యాపారులకు ప్రభుత్వంలోంగుబాటు

పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విమర్శ

కలకత్తా నవంబరు 3

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఆహార విధానం గత ఏడాదికంటే ఈ ఏడాది మరింత దిగజారిందనీ బడా ఉత్పత్తిదార్లు, వ్యాపార్లూ నియ్యంమిల్లు ఓనర్లకు పిగ్గు లేకుండా ప్రభుత్వం లొంగిపోయిందనీ కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో ఇలా తెలిపింది:

అక్టోబరు 21 న ముఖ్య మంత్రి సిద్ధార్థ శంకర్ రే లాంఛనప్రాయంగా నూతన ఆహార విధానాన్ని ప్రకటించారు నియ్యం మిల్లులు రంపపు యంత్రాలు, ఉత్పత్తిదార్లపై లెవీ ద్వారా 5 లక్షలటన్నుల నియ్యం సేకరించాలన్నది ఈవిధాన లక్ష్యంగా చెప్పారు గత ఏడాది ఆహారం దొరగ నిల్వదార్లు, అధిక లాభార్జ నపరులు చేతుల్లోకి పోయింది పరిణామంగా అధిక ధరలు, అకలి చావులుతూలాకక్షితంతమైన పంపణీ విధానానికై కమ్యూనిస్టుపార్టీ సూచించింది దొరగ నిల్వదార్లను తీవ్రంగా శిక్షించాలని చెప్పింది కాని ప్రభుత్వం పెడచెవిని పెట్టింది ఆహారధాన్యాలతో కూడు వ్యాపారం స్వాధీనానికి ఈవిధానంకూడా నిరాకరించింది. నాలుగైదు ఎకరాలున్న చిన్నరైతుమీదకూడా లెవీ విధించింది తద్వారా బడాభూస్వాములనుండి లెవీ వసూలుచేసేబదులు పేదరైతాంగంపై భారం నెట్టింది.

నియ్యంమిల్లుల ఉత్పత్తిలో 50 శాతాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం శేషం ధరలను పెంచుతుంది. పైగా ప్రభుత్వానికి నియ్యం అమ్మే చిన్న రైతులకు బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించింది

ఆహారధాన్యాల తోకు వ్యాపారం స్వాధీనానికై జాతీయ ప్రజాతంత్ర శక్తులూ, పార్టీలూ, నిజాయితీ గల కాంగ్రెస్ వాదులూ ముందుకు రావాలని ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపిచ్చింది.

తలకత్తాలో ప్రదర్శన

దేశవ్యాపిత మితవాద విద్రోహ వ్యతిరేక దినం సందర్భంగా కలకత్తాలో పెద్ద ప్రదర్శన జరిగింది

ఆరోజు రాష్ట్రమంతటా ప్రచార దళాల ప్రయాణం వీధి మొగద సభలు జరిగాయి

కలకత్తా ప్రధాన వీధులగుండా ప్రదర్శన సాగింది సి ఐ ఐ తైనాతీ జయప్రకాశ్," "బీహార్ తోహార్" "ప్రజాస్వామ్యం జాసీకోడు కె పి కుట్ర భగ్నం చేస్తున్న బీహార్ ప్రజలకు రెడ్ సెల్యూట్" పార్టీరహిత ప్రజాస్వామ్యం - పాసిజానికి నాంది అని కార్మికులు విద్యార్థులు లెక్చరర్లు ఉద్యోగులు, కవులు, రచయితలు, యువకులు నినాదాలిచ్చారు

తర్వాత మహీద్ మినార్ మైదానంలో జరిగిన సభలో పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా జాతీయ సమితి సభ్యులు శ్రీమతి రేణూచక్రవర్తి కలకత్తా జిల్లా సమితి కార్యదర్శులు, గౌడ్ గోస్వామి ప్రసంగించారు

చర్చలు విఫలమైతే విప్లవం అనివార్యం
—షేక్ అబ్దుల్లా

శ్రీనగర్ నవంబర్ 3

కాశ్మీర్‌పై కాపు జరుపుతున్న ఢిల్లీ చర్చలు విఫలమైతే విప్లవం అనివార్యం కావచ్చునని షేక్ అబ్దుల్లా అన్నారు

1953 లో తనను అధికారంనుండి తొలగించినపుడు రద్దుచేయబడిన హక్కులు పునరుద్ధరిస్తే ఎరిపాలనా బాధ్యత స్వీకరించగలనన్నారు. తగిన జ్యాగాలకు తమ కాళ్ళపై కాము నిలబడేందుకూ ప్రజలు సిద్ధం కావాలన్నారు ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఫారత్ ముందు చేతులు చాపి బిత్తమెత్తుకో లేనన్నారు

అవినీతిని అంతంచేసి నిజమైన ప్రజాస్వామ్యం తీసుకు వచ్చేందుకు యత్నించి విఫలమైన జయప్రకాశ్ ఇప్పుడు సంపూర్ణ సంద్రా చేపట్టారని చెప్పారు

గౌరవ ప్రదమైన పరిష్కారానికై గత రెండున్నర ఏళ్ళుగా కేంద్రానికి సత్ప్రచేష్టేందుకు కాశ్మీరు, సహకరిదూ, యత్నిస్తున్నామనీ, ఈ యత్నాలు విఫలమైతే కొత్త కార్యక్రమం" ప్రకటిస్తానని అన్నారు.

నూనె ధర తగ్గింపుకై ఇరాన్‌రాజు యత్నం

టెహరాన్ నవంబరు 3

గాసోలీన్ ధరలు తగ్గేవిధంగా నూనెకు ఒకేరకమైన ధరలను నిర్ణయించాలని భావిస్తున్నట్లు ఇరాన్‌రాజు షా చెప్పారు.

అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్‌తో చర్చల అనంతరం ఆయన నిన్న ఈ ప్రకటన చేశారు.

నిక్సన్ పరిస్థితి విషమం

లాంగ్‌బీచ్, (కాలిఫోర్నియా) నవంబర్ 3

అమెరికా మాజీ అధ్యక్షులు రిచర్డ్‌నిక్సన్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా వున్నదని డాక్టర్లు తెలిపారు

రక్తం కారకుండా, తిరిగి రక్తం కదులు కట్టకుండ చేసేందుకు డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు

నిక్సన్ పరిస్థితి నిన్న కొంత మెరుగయిందని అయితే ప్రమాద పరిస్థితి ఇంకా దాటిపోలేదని డాక్టర్లు అన్నారు.

ఫోర్డ్ పరామర్శ

లాంగ్‌బీచ్ నవంబర్ 3

అధ్యక్షుడు పోర్డు నిన్న అనుకోకుండా హఠాత్తుగా మాజీ అధ్యక్షుడు నిక్సన్‌ను పరామర్శించారు.

సారాయివ్యాపారి ఇంటిపై దాడి

విశాఖపట్నం నవంబరు 3

మునగపాకగ్రామం, అనకాపల్లి పట్టణంలోని ఒక వైన్ వ్యాపారికిచెందిన వ్యాపార సంస్థపైన ఇంటిపైన పోలీసులునిన్న చేసిన దాడిలో కొన్నిసారాసీసాలు రు 4 లక్షలకు దొంగబాకాపుస్తకాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు

ఆ దొంగ బాకా పుస్తకాలు మునగపాకలోని ఒక గోడౌన్‌లోనూ లైసెన్సులేని సారా సీసాలు ఇంటిలోనూ దొరికాయని పోలీసు అధికారులు చెప్పారు

ఈ సందర్భంలో షావు యజమాని శ్రీ చినవెంకట పోమన్నను, ఆయన కుమారులు పోలయ్య, నాగేశ్వరరావు మహేశ్వరరావులను అరెస్టుచేసి వారిపై కాంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు.

కడప జిల్లాలో కాల్పులు

హైదరాబాదు, నవంబరు 3

కడపజిల్లా ఇప్పూరు గ్రామంలో ఇటీవల రెండు వర్గాల వర్గాలమధ్య జరిగిన ఘర్షణలో ఒకవర్గం కాల్పులు జరపగా అదుపు తప్పి గాయాలు తగిలాయి

గాయాలు తగిలినవారు గ్రామసర్పంచ్ పరసింహారెడ్డి గ్రామానికు చెందిన వారపై కాల్పులు జరిపినవారు గ్రామ మున్సబ్ సుబ్బారెడ్డి వర్గానికి చెందిన వారని తెలుస్తున్నది

37 రోజుల వేతనం బోనస్‌గా ఇవ్వాలని డిమాండ్
కలకత్తా రేవు కార్మికులచే

కలకత్తా నవంబరు 3

13 వేల మంది కలకత్తా రేవు కార్మికులకు 37 రోజుల వేతనాన్ని బోనస్ క్రింద చెల్లించకపోతే పని నిలుపుదల చేస్తామని నేడు యాజమాన్యాన్ని హెచ్చరించారు.

రైలు ప్రమాద కారణం

అలహాబాద్, నవంబరు 3

అక్టోబరు 31 న అమృత్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోగీలివ్వంటుకోవడానికి ముగ్గురు స్త్రీలు మూడు సంచుల్లో తీసుకెళ్ళుతున్న నైట్రో పెట్రోలోస్ అని తెలియవచ్చింది.

పోస్టల్ అధికారి ప్రకటన

అమృత్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోగీకి నిప్పంటుకున్న ప్రమాదంలో చాలా తపాలా సంచులు దగ్ధమై పోయాయని ముఖ్యంగా యు. పి, బీహార్, పశ్చిమ బెంగాల్‌కు ఉద్దేశించిన సంచులన్నీ దగ్ధమై పోయాయని యు పి పోస్టుమాస్టర్ జనరల్ నేడొక ప్రకటనలో తెలిపారు.

సియోల్‌లో భవనం దగ్ధం: 88 మంది దుర్మరణం

సియోల్ (దక్షిణకొరియా) నవంబరు 3

సియోల్ డౌన్‌టౌన్‌లో నేటి తెల్లవారుజామున ఏకంతస్తుల భవనం దగ్ధమవడంతో 88 మంది మరణించారు. 40 మంది గాయపడ్డారు.

కొంతమంది మంటలనుండి తప్పించుకోవడానికి పైఅంతస్తులోనుండి క్రిందికి దూకి అక్కడే కన్నుమూసి పోయారు. కొందరు విషపూరిత వాయువు పీల్చడంవల్ల ప్రాణాలు వదిలారని పోలీసులు చెప్పారు.

హోటల్‌లోని అరవ అంతస్తులో పేగ రెస్టరెంట్ ముక్కు పొరపేయడంవల్ల తీవ్రాసికారి ఈ ప్రమాదానికి దారితీసిందని హోటల్ ఉద్యోగి చెప్పాడు

మృతిచెందినవారిలో అత్యధికులు 20 ఏళ్ళ వయస్సున్నవారు. భవనం లోపలి "పైప్ గో - గో క్లబ్"లో వారున్నారు ఈ భవనంలో అనేక గిడ్డంగులు, వ్యాపార సంస్థలు హోటళ్ళు రెండు నైట్ క్లబ్బులు ఉన్నాయి.

భవనంలో జరిగిన వేడిమివల్ల సహాయ కార్యక్రమాలు నివారమయ్యాయి. ఈ భవనానికి నిప్పంటుకోవడం ఆరవ సారి 1972 ప్రమాదంలో 6 గురు మరణించగా 100 మంది గాయపడ్డారు.

రాష్ట్రంలో తాలూకాబోర్డుల పునరుద్ధరణ; పంచాయతీరాజ్ మంత్రి వెల్లడి

విజయవాడ నవంబరు 3

తాలూకాసీను సమితి అధికారులను ఒకే అధ్యక్షుని పర్యవేక్షణక్రిందకు తెచ్చేందుకు గాను పాతతాలూకా బోర్డులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాసు నేడు చెప్పారు

గన్నవరం పంచాయతి సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గత 15 సంవత్సరాలుగా గన్నవరం ప్రాంతం అభివృద్ధికి సమితి అధ్యక్షులు డాక్టర్ డి సి. యార్ రాయుడు చేసిన కృషిని ప్రశంసించారు

ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదార్లు యిచ్చిన మెమొరాండాన్ని పాడి పరిశ్రమ శాఖమంత్రి శ్రీ యస్ వెంకట్రామరెడ్డి సమాధానమిస్తూ పాల సేకరణను ప్రభుత్వంతగ్గించబడన్నారు

అంతకు ముందు వీరవల్లి గ్రామంవద్ద రక్షిత నీటి పథకాలకు శ్రీ లక్ష్మణదాసు శంకుస్థాపనచేస్తూ రాష్ట్ర మంతటా మంచినీటి సమస్యను ఒక్క సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది దన్నారు.

పార్థసారథితో షేక్ అబ్దుల్లాచర్చలు

శ్రీనగర్ నవంబరు 3

ప్రధాని దూత శ్రీ పార్థసారథితో షేక్ అబ్దుల్లా నేటి ఉదయం ఇక్కడ గంటపేపు చర్చించారు.

తిరువూరులో

భారత కమ్యూనిస్టుపార్టీ పిలుపు మేరకు నిన్న తిరువూరులో మితవాద కుట్రల ప్రతిఘటన దినాన్ని పాటించారు ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటలకు శ్రీ గంగాధరాచారి అధ్యక్షతన సభ జరిగింది

సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ బోధయన హీరోయిలో జయప్రకాశ్ నారాయణ నాయకత్వానజరుగుతున్న విస్తృత ప్రతిఘటన ఉద్యమాన్ని గురించి వివరించారు.

గోదావరి రైలురోడ్డు బ్రిడ్జికి ప్రారంభం
రాష్ట్రపతి చే

కాకినాడ నవంబరు 3

ఈ నెల 20 వ తేదీన గోదావరిపై రైలు రోడ్డు బ్రిడ్జికు రాష్ట్రపతి శ్రీ వరాహగిరి అహ్మద్ ప్రారంభోత్సవం చేయనున్నారని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్ రంగాచారి చెప్పారు

మొదట రాజమండ్రి నుండి కొవ్వూరుకు కారులోను, అక్కడి నుండి రాజమండ్రికి రైలులో తిరిగి వస్తారు

రాష్ట్రంలో తాలూకాబోర్డుల పునరుద్ధరణ; పంచాయతీరాజ్ మంత్రి వెల్లడి

విజయవాడ నవంబరు 3

తాలూకాసీను సమితి అధికారులను ఒకే అధ్యక్షుని పర్యవేక్షణక్రిందకు తెచ్చేందుకు గాను పాతతాలూకా బోర్డులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాసు నేడు చెప్పారు

గన్నవరం పంచాయతి సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గత 15 సంవత్సరాలుగా గన్నవరం ప్రాంతం అభివృద్ధికి సమితి అధ్యక్షులు డాక్టర్ డి సి. యార్ రాయుడు చేసిన కృషిని ప్రశంసించారు

ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదార్లు యిచ్చిన మెమొరాండాన్ని పాడి పరిశ్రమ శాఖమంత్రి శ్రీ యస్ వెంకట్రామరెడ్డి సమాధానమిస్తూ పాల సేకరణను ప్రభుత్వంతగ్గించబడన్నారు

అంతకు ముందు వీరవల్లి గ్రామంవద్ద రక్షిత నీటి పథకానికి శ్రీ లక్ష్మణదాసు శంకుస్థాపనచేస్తూ రాష్ట్ర మంతటా మంచినీటి సమస్యను ఒక్క సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది దన్నారు.

విశాలాంధ్ర

1974 నవంబరు 4 సోమవారం

పంచాయతీరాజ్

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల, అనధికారుల సహకారం యితోధికంగా పొందేఉద్దేశ్యంతో బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులమేరకు పంచాయతీరాజ్ వ్యవస్థను మొదటగా ప్రవేశపెట్టిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అక్కడ్యాలు ఎంతమంచివైనా అమలుపరచే యంత్రాంగంలో ఆ లక్ష్యశుద్ధి కొరవడినప్పుడు ఎంతటి ఆదర్శ ప్రయత్నమైనా ఆచరణలో ఎంతఅభాసుగా తయారవుతుందో అనేదానికి మన రాష్ట్రంలో పదిహేనేళ్ళుగా అమలుజరుగుతోన్న వికేంద్రీకరణ వ్యవస్థ వికృతరూపమే ఒక ప్రబల నిదర్శనం.

బ్లాక్, తాలూకా, జిల్లా స్థాయిల్లో పరస్పరం సహకార సద్భావాలతో అభివృద్ధి కార్యక్రమాల అమలులో కృషిచేయవలసిన రెవెన్యూయేతర సాంప్రదాయక పరిపాలనా విభాగాలకు, కొత్తగా ఏర్పడ్డ పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాల విషయంలో పోటా పోటీలతో ద్వంద్వ వ్యవస్థ తాలూకు అరాచకం మొదలైంది. కొత్తగా వచ్చిన పంచాయతీరాజ్ పెత్తందార్లు, పరిపాలనా వ్యవస్థకు ప్రజలను దూరంగా వుంచడమే ఉత్తమమన్న శిక్షణ పొందిన పాతకాలపు అధికార్లు ఉభయులూ యిప్పటి అవ్యవస్థకు బాధ్యులే పనర్లకారత, కార్యక్రమాలను రూపొందించడంలో తగినంత చొరవలేమీ- ముఠాబందీ రాజకీయాల విపరీతాట్టహాసం, ఆ వున్న అధికారాల విదక్షణారహిత దుర్వినియోగం- యివన్నీ పంచాయతీరాజ్ వ్యవస్థ మూల లక్ష్యాలకే ఎసరు పెట్టేవిగా తయారైనవన్నది తిరుగులేని వాస్తవం.

వెంగళరావు కమిటీ, యం. టి. రాజు కమిటీ, నరసింహం కమిటీ నివేదికలు ఈ పరిస్థితికి కారణాలను పేర్కొంటూ పంచాయతీరాజ్ వ్యవస్థ సంస్కరణలపై కొన్ని సూచనలిచ్చారు. ఇందులో రాజు కమిటీ సిఫార్సులు మటుకూ కొంతవరకు అమలుజరిగి జిల్లాకలెక్టర్లకు విశేషాధికారం స్థానం కల్పించే డెవలప్ మెంట్ బోర్డులు ఏర్పడి కొంతకాలం పని చేశాయి తిరిగి నరసింహం కమిటీ సిఫార్సులు వచ్చాయి. ఇలా అరకొర సంస్కరణలతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది.

మిగతా అంశాలన్నిటికన్నా ప్రస్తుతం ఎన్నికల పద్ధతి, రెవెన్యూ పంచాయతీరాజ్ సంస్థలమధ్యవుండే ద్వంద్వ వ్యవస్థ తొలగింపు, పనర్విభజనలాంటి బాటిపై అధికంగా ఛర్చజరుగుతోంది. వీటిపై అభిప్రాయాలు సేకరణకుగాను పంచాయతీరాజ్ సంస్థల ప్రాంతీయ సదస్సులు జరుగుతున్నాయి. ప్రథమంగా విజయవాడలో శనివారంనాడు జరిగిన యిలాంటి సదస్సులో మాటాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నమితుల ప్రాతిపదికగా తాలూకాల పునర్వ్యవస్థీకరణ విషయమై సూచన చేశారు. వాస్తవానికి యిది ఆయన కమిటీ నివేదికలోని ప్రధానమైన సిఫార్సు. అలాగే పంచాయతీ రాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లాంటి సంస్థ ఏర్పాటు విషయమై నరసింహం కమిటీచేసినసిఫార్సుకూడా ముఖ్యమైనదే. ప్రాంతీయ సదస్సుల్లో పై నివేదికలపై వెల్లడైన అభిప్రాయాలను గమనంలోకి తీసుకొని అవసరమైన మార్పులు ప్రవేశపెట్టడంలో యిక ఏ మాత్రం ఆలస్యం జరుగదని ఆశిస్తున్నాం.

పరీక్షల్లో తప్పే పద్ధతికి స్వస్తి

విద్యా కేంద్ర బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 3 తమ అవసరాలకు అనుగుణంగా డీ ఎడ్ వెకేషనల్ విద్య కేంద్ర బోర్డు రూపొందించిన నూతన విద్యా విధానం వచ్చే సంవత్సరం నుండి అమలులోకివస్తే ఇక విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులైనారా లేక కాలేదా అనే సమస్య వుండదు.

ఎది ఫైనల్ రెండు ఫైనల్ మూడు అను కొత్త పద్ధతి ఇది. ఈ విధానం క్రింద వచ్చే సంవత్సరం 9 వ తరగతిలో ప్రవేశించే విద్యార్థి తన హయ్యర్ సెకండరీ పరీక్షలో తప్పరం అనేది వుండదు.

విద్యార్థులకు పరీక్షలలో మొత్తం మీద కిక్కుగట్టే గ్రేడ్ ఇవ్వరాదని బోర్డు నిర్ణయించింది. దీనికి బదులు 'పనితీరు' బాగా అంటూనేనే బాగుచూపిన ప్రతిభను బట్టి గ్రేడు నిర్ణయించాలని తెలిపింది.

ఇట్లాంటి గ్రేడింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలని విద్యా పరిశోధన శిక్షణా వ్యవహారాల జాతీయ మండలి చాలా కాలం క్రితమే సిఫార్సుచేసింది.

ఎలిమెంటరీ విద్య కేంద్ర బోర్డు దానిని ఆమోదించిందని ఆ మండలి డైరక్టరు డా॥ రియాస్ అహ్మద్ ఎర్రకలవారికి తెలియచేశారు.

ఈ కొత్త గ్రేడింగ్ పద్ధతి కేంద్ర పాఠశాలలోనూ దేశంలో దాదాపు 400 పాఠశాలలకు వర్తిస్తుంది.

గ్రేడింగ్‌కో ఎడ్యాక్షి ఒక పట్టెడిలో పూర్ గా వున్నట్లు పేర్కొంటే ఆ విద్యార్థి బహిరంగా తనిఖీచేసి ఎతిశయను సంపాదించుకోవచ్చు అంటే పాత పద్ధతిలో ఆ విద్యార్థి తప్పుంటే అతని ఎద్యా పురోగతికి ఆటంకం కల్గింతవాడు.

ప్రతి విద్యార్థికి గ్రేడ్‌షీట్ ఇవ్వబడుతుంది. తుగ్రేడ్‌షీట్ ప్రాతిపదికగా ఉన్నత విద్యకు అర్హత వర్తతను నిర్ణయిస్తారు.

ఈ కొత్తవిధానాన్ని కొన్ని రాష్ట్రాలు పూర్తిగా ఆమోదించాయి. మిగతా రాష్ట్రాలు త్వరలో తమ అభిప్రాయాలు తెలియజేస్తాయని అధికారవర్గాలు తెలిపాయి. మాజీ ముఖ్యమంత్రి బ్యాంక్ లాకర్లను కూడా తనిఖీచేయడం జరిగింది

రిజర్వు పోలీస్ కాల్పుల్లో ఒకని మృతి

మద్రాసు నవంబరు 2 ప్రయాణం చేస్తున్న బొంబాయి - మద్రాసు అనకా ఎక్స్‌ప్రెస్‌నుండి ఒక రిజర్వుపోలీసు అక్రమరక్షణకోసం జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు.

అర్కోణంవద్ద నేటి మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది.

మరణించిన వ్యక్తి దియ్యం దొంగ రవాణా చేసేవాడని అరోపించబడింది. మరణించిన వ్యక్తి కంపార్టుమెంట్‌లోకి రావటాన్ని నిరాకరించగా వీరు ఆ కంపార్టుమెంట్‌పై రాళ్ల విసిరారని ఈ సందర్భంగా కొందరు రిజర్వు పోలీసులు గాయపడ్డారని అధికార సమాచారం తెలిపింది.

ఈ సంఘటనవల్ల రైలు ప్రయాణానికి 1 గంటన్నర ఆలస్యం జరిగింది.

ప్రముఖ వ్యాపారి అరెస్ట్

కలకత్తా నవంబరు 2 అనేక అక్రమ రూపాయల నేరాలు కప్పిపుచ్చి డ్యూటీ చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్న ఒక ప్రముఖ వ్యాపారిని నేడిక్కడ అంతరంగిక భద్రతాశాఖవారు అరెస్ట్ చేశారు.

దలైలామా చర్చలు

న్యూఢిల్లీ నవంబరు 3 దలైలామా నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని తన్నులు జరిపారు.

విజయవాడలో రౌడీల గ్యాంగుపై కఠిన చర్యలు

ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ, నవంబరు 3 విజయవాడలో గూండాల గ్యాంగ్‌ను తక్షణంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్టీ బహిరంగసభలో ప్రకటించాడు.

పట్టణంలో రెండు మూడు సంవత్సరాలుగా గూండాగ్యాంగ్ పేదలు, ధనికులను పీడిస్తున్నదని, ఆ గ్యాంగ్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పాడు

ఇటీవల జరిగిన హత్య సంఘటనపై ఒకరు వేసిన ప్రశ్నకు సమాధానంగా పైవిధంగా చెప్పాడు

పట్టణ అభివృద్ధికి డాక్టర్ కె యస్ రావు పథకాన్ని తమలుపరుస్తామని ప్రకటించాడు పేదలు నివసించే భూములకు రెండు మాసాలలో పట్టాలు యివ్వగలమని చెప్పాడు.

జయప్రకాశ్ ఉద్యమం

దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని విమర్శించాడు

జయప్రకాశ్ ఉద్యమాన్ని మన రాష్ట్రానికి వ్యాపింపజేయాలని కొందరు పెద్దలు ప్రయత్నిస్తున్నారని తాని జరగ సాగదని హెచ్చరించాడు

పార్లమెంటు సభ్యులు శ్రీ వి వి రాజా ప్రసంగిస్తూ ధరలు పెరగటానికి దొంగ విల్లడు కారణమని అన్నాడు

మంత్రులు కాసిన సభ్యులు స్థానిక కాంగ్రెసు నాయకులు పాల్గొనలేదు

బిజూ పట్నాయక్ అక్రమ లావాదేవీలు

న్యూఢిల్లీ, నవంబరు 2 ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఏర్పాటుచేసిన ఒక కొత్త సంస్థ 1973 74 లో రెండు కోట్ల రూపాయల నిధులను సంపాదించినట్టు తెలియచేసే పత్రాలను ఆదాయపు పన్నుశాఖ అధికారులు శ్రీ బిజూ పట్నాయక్‌కు చెందిన సంస్థలు, యిండ్లనుండి స్వాధీనం చేసుకున్నారు.

విదేశీ సంస్థతో కలసి పెట్రోకెమికల్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే పథకానికి సంబంధించిన కాగితాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు

ఉక్కుఫ్యాక్టరీలో 48 శాతం బడ్డు తరిస్తానని శ్రీపట్నాయక్ అంగీకరించినట్టుపత్రాలలో బయటపడింది అనగా 30 లక్షల పౌండ్లు విదేశీ మారకంలోనే యివ్వటానికి శ్రీ పట్నాయక్ అంగీకరించాడు.

ఉక్కుకర్మాగారానికు రు 20 లక్షలవరకు విరాళాలు ముట్టినట్టు శ్రీ బిజూ పట్నాయక్ సంతకంచేసిన రసీదులు ఆయన కుటుంబీకుల అక్క చెందిన సంస్థలలో దొరికాయి

శ్రీ బిజూపట్నాయక్‌కు సంబంధించిన కళింగ ట్యూబ్‌ల కంపెనీ ఒక ప్రముఖ పెద్ద మొత్తంలో విరాళాలిచ్చినట్లు తెలిసే డాక్యుమెంట్లనుకూడా పట్టుకున్నారని అయితే కంపెనీ యజమానులు దీనిని విరాళ రించారు

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రిని, ఆయన లాయర్‌ను అధికారులన్నారు, కాపీ కాక్లు ప్రశ్నించారు

కలకత్తా ఢిల్లీలోని శ్రీ బిజూపట్నాయక్‌కు సంబంధించిన సంస్థలపై కూడా దాడులు జరిగాయి ఈ కంపెనీల యజమానులు ప్రకటించిన మత సంబంధమైన ధాతాలు దృష్ట్యా యీ కంపెనీలలో పోదాపు యీ రోజు విలువుచేశారు

సోదాలు రేపు ప్రారంభమవుతాయని, రెండు మూడు రోజులపాటు యీ కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారవర్గాలు తెలిపాయి మాజీ ముఖ్యమంత్రి బ్యాంక్ లాకర్లను కూడా తనిఖీచేయడం జరిగింది

ఢిల్లీలో ప్రాథమిక విద్యా మహాసభ

నవంబరు 15 న ప్రారంభం

హైదరాబాదు నవంబరు 2 అఖిలభారత ప్రాథమిక విద్యా మహాసభ ఢిల్లీలో నవంబర్ 15 నుండి 18 వరకు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె జనార్దన్‌రావు ప్రకటించారు

మహాసభలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విద్యామంత్రి శ్రీ మాధవ్ హాసన్ తదితరులు ప్రసంగిస్తారు

ఓటిక రాష్ట్రాలకు చెందిన ప్రాథమిక విద్యా నిపుణులు ఉపాధ్యాయులు మహాసభలో పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ నుండి 50 మంది ప్రతినిధులను అసోసియేషన్ మహాసభకు పంపుతుందని ఆయన తెలిపారు

దీక్షిత్ మదాసు రాక

మద్రాసు, నవంబరు 3 తమిళనాడు కాంగ్రెసుకమిటీ వ్యవహారాలను తక్కువదిద్దడానికి పోర్టుపోలియోలేని కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు మద్రాసు చేరుకున్నారు.

జయప్రకాశ్ ఎత్తును చిత్తు చేయండి

ప్రజాస్వామ్య పరిరక్షణ బహిరంగసభలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ నాయకుల పిలుపు

పాట్నా, నవంబరు 3 ఓటు హక్కును లాక్కొని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయటానికి శ్రీజయప్రకాశ్ నారాయణ్ వేసిన ఎత్తును చిత్తు చేయాలని నేడు పాట్నాలో జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమానికి ప్రతిస్పందనగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా నేడు ప్రారంభించాయి

బహిరంగసభకు ముందు జరిగిన ప్రదర్శనకు కేంద్ర సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దర్శన్‌సింగ్, కమ్యూనిస్టు నాయకులు శ్రీ జగన్నాథ్ మిశ్రా నాయకత్వం వహించారు

ప్రదర్శన అనంతరం జరిగిన సభలో ఉభయ పార్టీల నాయకులతోపాటు పైయిద్దరు కూడా ప్రసంగించారు.

బీహార్ వుద్యోగుల ఆందోళన విరమణ

పాట్నా, నవంబరు 2 తమ డిమాండ్లు కొన్నిటిని ఆమోదిస్తూ మిగిలినడిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం యిచ్చిన హామీ దృష్ట్యా రెండు రోజుల నుండి పాగిస్తున్న నిరాహారదీక్షను విరమించారు

ఉద్యోగుల అసోసియేషన్ నేటి ఉదయం అత్యవసర సమావేశం జరిపి పై నిర్ణయం తీసుకున్నది

జయప్రకాశ్‌పట్ల ప్రధాని వైఖరికి మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ నవంబరు 2 శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో చర్చలు జరిగిన సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధీ అనుసరించిన పైవిధాని కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్లు తెలియవచ్చింది

శ్రీ జయప్రకాశ్ 90 నిముషాలపాటు జరిగిన తర్జనను ప్రధాని శ్రీమతి గాంధీ, వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌లు మంత్రివర్గ సభ్యులకు వివరించారు.

చలనచిత్ర పంపిణీ వ్యవస్థ స్వాధీనం

న్యూఢిల్లీ నవంబరు 2 దేశంలో చలనచిత్రాల పంపిణీని స్వాధీన పరచుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది త్వరలో ఢిల్లీలో చలనచిత్ర పంపిణీస్వాధీనం ద్వారా యీ కార్యక్రమం ప్రారంభ మవుతుంది

గుప్త ధనాన్ని అదుపుచేయటానికి ఈ రంగాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం అనుకుంటున్నది చలనచిత్ర పంపిణీదారులు పెద్ద మొత్తంలో గుప్త ధనాన్ని చిత్ర నిర్మాతలకు అందజేస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నది

చలనచిత్రాల పంపిణీకి కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ జాతీయ పరిధి అభివృద్ధి కార్పొరేషన్‌ను నవ్వేసంతత్వరంప్రభుత్వం ఏర్పాటు చేయనుంది

విదేశీ చిత్రాల దిగుమతి, దేశీయ విదేశీ చిత్రాలపంపిణీని ఈ సంస్థ నిర్వహిస్తుంది

అధిక వేతనాలవారికి అంతర్రాష్ట్ర అడ్డంకు లుండరాదు

న్యూఢిల్లీ, నవంబరు 3 దు 500 అంతకు మించిన వేతనంతల ఉద్యోగులకు అంతర్రాష్ట్ర ప్రతిబంధకాలు తొలగించాలని ప్రణాళికాసంఘం నియమించిన ఉన్నతాధికార సంఘం సూచించింది.

"అగడ్డలో పుట్టినవారికే ఉద్యోగాలు" అనే విధానాన్ని కొన్ని రాష్ట్రాలు కఠినంగా అమలుచేయడంవల్ల తీవ్ర ఆందోళన వెలువడ్డింది 'ఉపాధి మనుష్య శక్తిపై ఈ సంఘటితమన్న సౌకర్య బృందం ఒక నివేదిక రూపొందించింది. అధిక ఉత్పాదనకు జాతీయ సమగ్రతకు పై విధానం కోట్టడబోదని ఆ నివేదిక తెలిపింది

స్థానికులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇచ్చేటటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు చలువురికి కేటాయించే కోటా విస్తృత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని తెలిపింది రాష్ట్రాలు,కంపెనీలవారంది సాంకేతిక తరగతుల వారు రాష్ట్రాలకు వెళ్ళేందుకు పాలా ప్రతిబంధకాలున్నాయి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని అనుసరించే కి పద్ధతిని దీర్ఘకాల మైంటే ధానంలోనే అంశాలున్నాయి అని చెప్పింది నిధానాలను సవరించకపోతే గొప్ప ప్రతిభ ఉన్నవారుకూడా కృత్రిమంగా రాష్ట్రాలవారి తులలో మిగిలిపోతారు, పరిణామంగా రాష్ట్రాల ప్రాంతాల స్థాయిలో మానవ శక్తిలోని అసమానతలు తీవ్రతరమవుతాయి వివిధ రాష్ట్రాలకు సాంకేతిక తరగతులవారిని పంపడానికి ప్రతిబంధకాలు అంతరరహిత్యం ప్రణాళికా కార్యక్రమాల అమలు దెబ్బతింటుంది

పేకరణ ధరలో ద్వంద్వ పద్ధతి

తమిళనాడులో

న్యూఢిల్లీ, నవంబరు 3 తమిళనాడు ప్రభుత్వం అతి త్వరలో ధాన్య సేకరణ ధరకు సంబంధించి ద్వంద్వ పద్ధతిని ప్రవేశపెడుతోన్నది

తమిళనాడుమహార పరిశ్రమలమంత్రులు మొన్న యిక్కడ కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో ఆ విషయమై చర్చలు జరిపారు

ద్వంద్వ ధరపద్ధతికింద ఉత్పత్తిదార్లపై నిర్బంధ లేవీ విధిస్తారు ఈ ఉత్పత్తిదార్లు ధాన్యానికి కేంద్రం నిర్ణయించిన ధరలు చెల్లిస్తారు

నిర్బంధ లేవీ చెల్లించిన అనంతరం ఉత్పత్తిదార్లు మిగిలిన అదనపు ధాన్యాలను రాష్ట్రం నిర్ణయించిన పేకరణ ధరకు అమ్ముకోవచ్చు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధాన్య పేకరణ ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

కేంద్రం:- ముతకధాన్యం క్వింటాలు రు 76 వాణ్యమైన ధాన్యం రు 78, మరీ వాణ్యమైన ధాన్యం రు 83

రాష్ట్రం:- ముతక రు. 86, వాణ్యం రు 90 మరీ వాణ్యం రు 95

పట్టాలు తప్పిన గూడ్సు వ్యాగన్లు

తిరుచునాపల్లి, నవంబరు 3 తిరుచునాపల్లి రైల్వే డివిజన్‌లో గత సాయంత్రం ఒక గూడ్సు బండికి చెందిన 6 వ్యాగన్లు పట్టాలు తప్పాయి

ఏ మేరకు నష్టం సంభవించిందో యింకా వివరాలు తెలియాల్సేవు

ఒక ప్రత్యేక రైలును అత్యవసరంగా అక్కడికి పంపించారు

రు. 10 లక్షల ఆహార ధాన్యాల స్వాధీనం

బొగ్గారోలో

దన్‌బాద్ నవంబరు 2 బొగ్గారాలోని కాన్పూర్ బోకు మార్కెట్‌లోని గోడౌన్‌ల నుంచి గత 5 రోజులలో రు 10 లక్షల విలువగల ఆహార ధాన్యాలను పట్టివేశారు

గోడౌన్‌ల నట్టబున్న విత్తాల యజమానులు ఒక్కరుకూడా ఈ విత్తాలు తమవని ముందుకు రాలేదని అధికారవర్గాలు తెలిపాయి ఈ మార్కెట్‌లోని మరో గోడౌన్‌పై అధికారులు దాడిచేసి సబ్సిడీ బార్లీలోని ధాన్యాలను అధికారులుస్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా అక్రమ నిల్వలకు పాల్పడ్డారన్న ఆరోపణపై దత్తారికప్రసాద్ బన్సాల్ అనే వ్యాపారిని అరెస్టు చేశారు.

విప్లవమంటే విధ్వంస చర్యకాదు : యువకులకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 3 విప్లవమంటే విధ్వంస తర్య కాదు దేశంలో విద్యాపరమైన విప్లవం జరగాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడుయిక్కడ యువకులకు విజ్ఞప్తిచేశారు

మహావీర నిర్వాణ 2500 వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీ ప్రదేశ్ అనువర్త సమితి ఏర్పాటుచేసిన యువజన సదస్సులో ప్రధాని ప్రసంగించారు

దేశంలో పెల్లుప వచ్చే ప్రతిపారి దుష్ట శక్తులు రంగంలోకి దిగి కాయ వి ఆమె అన్నారు మహావీరుడు బోధించిన శాంతి సుహృద్భావం సదమగాహనలను అనుసరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

విప్లవమనే పదం యువజనులను అకర్షిస్తుందనీ అయితే ఆ విప్లవం యొక్క స్వభావాన్ని తెలుసుకొని ప్రవర్తించాలని జాతీయ ఐక్యతకు ఎదురైన సవాలును ఎదుర్కొనాలని ఆమె అన్నారు

వెనుకబడిన వర్గాల వారి ఇళ్ళు దహనం

అగ్రవర్ణాల వారిచే

ఆర్కాట్ నవంబరు 2 మాంబాకోపూర్‌జిల్లా సుందర్ పూర్ గ్రామంలో గతనెల 30 వ తేదీన వెనుకబడిన తరగతులకు చెందిన 9 ఇళ్ళను అగ్రవర్ణాలవారు తగులబెట్టినట్లు రాష్ట్రహోంశాఖ కార్యాలయాని కందిన సమాచారం తెలిపింది

తమ పొలంలో పనిచేయడానికి నిరాకరించిన వ్యక్తి ఇంటికి హిందూ కులానికి చెందినవారు నిప్పంటించారు ఈ సంఘటన ఇతర ఇండ్లకు కూడా వ్యాపించాయి

ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు

గ్రామంలో సాయుధ గార్డులను తిరుగుతున్నారు.

8 హత్యలుచేసిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ జిల్లాపోలీసులచే

హైదరాబాద్, నవంబరు 2 1973 మార్చి నుండి ఇప్పటివరకు 8 మంది మహిళలను హత్యచేసిన హుదిగ బుత్వయ్య అనే వ్యక్తిని హైదరాబాద్ జిల్లా పోలీసులు అరెస్టుచేశారు

ఎల్‌కాపాడ్ దాయర్, పర్గి ప్రాంతాలలో 8 హత్యలు జరిగినా పోలీసులకు ఎటువంటి ఆచూకీ తెలియలేదని అరెస్టు వార్తను చెప్తూ డిప్యూటి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (హైదరాబాద్ రేంజ్) శ్రీ పి వి రంగయ్యనాయుడు వివరించారు

పర్గి తాలూకా కాగదిపింగపూర్ గ్రామానికి చెందిన బుత్వయ్యను 3 వ హత్యకు ప్రయత్నించిన అనంతరం పట్టివేయటం జరిగిందన్నారు

ఒంటరిగావున్న 60 80 సంవత్సరాల మధ్య వయస్కులనే ఇతను హత్యచేస్తూ వచ్చాడు హత్యచేసిన అనంతరం దారిపక్కగల బంగారు, వెండి ఆభరణాలను ఇతను తీసుకవెళుతుండేవాడు ఒక్కటి మినహా మిగిలిన అన్ని హత్యల అనంతరం రు 100 లోపు విలువగల ఆభరణాలనే ఇతను తీసుకవెళ్ళాడు

1973 మార్చిలో ఈ హత్యాకాండ ప్రారంభించి గరడిపెంబర్ జూలై నెలలమధ్య 6 హత్యలు చేశాడు తరువాత పోలీసులు గట్టివిహా వుండాడు అయినా జూలై పెట్టెంబరు మాసాల మధ్య మళ్లీ 2 హత్యలు చేశాడు

3 వ ప్రయత్నంలో అతని స్వగ్రామానికి చెందిన మహిళనే హత్యచేసేందుకు ప్రయత్నించాడు అయితే ఆమె మరణించలేదు తనను హత్యచేయటానికి ప్రయత్నించిన వ్యక్తి బుత్వయ్య అని ఆమె చెప్పెందని అని శ్రీ రంగయ్య నాయుడు తెలిపాడు.

విశాఖ పోర్టుట్రస్టు భవనాల, స్థలాల ఆదాయంపై పన్ను

గవర్నర్‌చే ఆర్డినెన్సుజారీ

హైదరాబాద్, నవంబరు 3 విశాఖపట్నం పోర్టుట్రస్టు క్రిందవున్న భవనాలు, స్థలాలు పన్ను విధించే అధికారాన్ని కలగచేస్తూ 1963 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టాన్ని సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కందూభాయిదేశాయి ఆర్డినెన్సును జారీ చేశారు

అసాధారణ గజట్‌లో ప్రకటించిన ఈ ఆర్డినెన్సు 1974 ఏప్రిల్ నుండి అమలులోకి వస్తుంది

విశాఖపట్నం పోర్టుట్రస్టులకు చెందిన భవనాలు, స్థలాలమీద అంతకుముందు సంవత్సరంలోవచ్చిన మొత్తం ఆదాయంపై 6 నెలకు 1 శాతం చొప్పున పన్ను విధించబడుతుందని ఆర్డినెన్సులో తెలుపబడింది.

రేడియోలో చలనచిత్రాల సమీక్ష

విజయవాడ, నవంబరు 3 ఆకాశవాణి విజయవాడ కేంద్రం విడుదలైన తెలుగు చిత్రాలపై చిత్ర సమీక్ష అనే కొత్త కార్యక్రమాన్ని ఈ నెలనుంచి ప్రారంభిస్తున్నది ఈ కార్యక్రమం ప్రతినెలా మొదటి మూడవ ఆదివారాలలో రాత్రి 9గం 15 ని కు ప్రసారం అవుతుంది

గుంటూరుజిల్లా కమ్యూనిసు మహాసభ

సత్తెనపల్లిలో ఈనెల 16,17 18తేదీలలో

సత్తెనపల్లి నవంబరు 1 సత్తెనపల్లిలో నవంబరు 16 17 18 తేదీలలో జరుగనున్నదని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభను జయప్రదం చేయటానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

గుంటూరు జిల్లా లారీ ఓనర్స్ సమావేశం

గుంటూరు నవంబరు 3 డీజిల్ ఆయిల్, టైర్లు, ఛాసెస్ ధరలు పెరిగినందున కోటేశ్వరు రేట్లు పెంచుదల చేసుకొనుటకు నేటి సాయంత్రం రాంబర్ ఆఫ్ కామర్స్‌హాలులో గుంటూరుజిల్లా లారీఓనర్స్ అసోసియేషన్ స్వగత సమావేశం శ్రీ రావూరి యూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది

ప్రధాన కార్యదర్శి శ్రీ యంగలపెట్టి కంటయ్య పెరిగిన ధరలమూలంగా కొందరు ఆపరేటర్లు లారీలు త్రిప్పుట విరమించారని అన్నారు

శీయుతులు ఎమ్ సుబ్బారావు కోటేశ్వరరావు అయ్యన్నచౌదరి నరసయ్య ఉమ్మా నాగిరెడ్డి రామకృష్ణ అల్లాబక్స్ ప్రభృతులు ప్రసంగించారు

లారీనాయుగలు నిర్ణయించేందుకు 50 మంది సభ్యులతోకూడిన కమిటీని ఎన్నుకున్నారు

లారీడ్రైవరు క్లీనర్లకు రాష్ట్రప్రభుత్వ వేతన సంఘం కూడిన ప్రకారంగా వేతనములు అమలుపరచి ఆమోదించారు.

చీరాల సహకార నూలుడిపో మేనేజరు అవినీతి చర్యలు

సమగ్ర విచారణకు ప్రకాశంజిల్లా చేనేత సహకార సంఘం కార్యదర్శి డిమాండ్

చీరాల, నవంబరు 3 చీరాల సహకార నూలు డిపో మేనేజరు అవినీతి తర్యలపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని ప్రకాశంజిల్లా చేనేత సంఘం కార్యదర్శి శ్రీ కె గౌరీశంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

ప్రకటనలో యింకా క్రింది విధంగా వుంది

ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం చీరాల నూలు డిపోలో అనేక అవినీతికర తర్యలు జరుగుతున్నట్లు శ్రీ ప్రగడ కోటయ్య ఆనంతరులలో కొందరు పై అధికార్లకు వినిపిస్తున్నారు దానిపై ఇన్‌స్పెక్టింగ్ అధికారులచే అధికారుల విచారణ జరిపించారు

పని చేయక మానుకుని ఉన్న ప్రొడక్షన్ సంఘాల పేర నూలు బిల్లులు బ్రాని వున్నట్లు విచారణలో తేలింది. అయినప్పటికి ఆ డిపో మేనేజరుపై యింతవరకు ఎలాంటి తర్య తీసుకోలేదు సరికదా విచారణ జరిపి రిపోర్టు పంపిన అతని పనును ట్రాన్స్‌ఫర్ చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నట్లు తెలియచున్నది.

దీనికంతటికి నూలు డిపో మేనేజరు శ్రీ ప్రగడ కోటయ్య సహకరించడం కారణం ఈ విధముగా సహకారగరంగములో జరుగుచున్న అక్రమాలను తప్పిపుచ్చుటకు ముఖ్య నాయకులే ప్రయత్నించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు

ఇంతకుముందు ఇక్కడే పనిచేస్తూ ఆ పేర్పు డిపోలో కూడా పేరుకు పేరు అక్రమాలు జరిగిన సంగతి అందరికీ తెలిసిందే అందువల్ల వెంటనే నూలు డిపో కార్యకలాపాలన్నింటిని (గత పది సంవత్సరములుగా పాగిన) సహకార శాఖ వారిచేత పూర్తి దర్యాప్తు జరిపించి దాన్యులందరిపై తగు తర్యలు ప్రభుత్వం తీసుకోగలదని ఆశిస్తున్నాను లేకపోయిన సహకార రంగంపై ప్రజలలో అనమ్మకం ఏర్పడగలదు అందుకు ప్రభుత్వమువారే బాధ్యత వహించవలసి వుంటుంది

కుర్మవారిపై మాలీపటేల్ దౌర్జన్యాలు

నిజామాబాద్, నవంబరు 2 నిజామాబాద్‌జిల్లా కామారెడ్డి తాలూకా బీబీపేట జనగాం గ్రామంలో కుర్మవారిపై మాలీపటేల్ శ్రీ గోవిందరెడ్డి దౌర్జన్యాలు నాలుగేళ్ళ నుండి కొనసాగుతున్నట్లు తెలిసింది

ఆ గ్రామంలో 60 80 సంవత్సరాల వయస్కులనే ఇతను హత్యచేస్తూ వచ్చాడు హత్యచేసిన అనంతరం దారిపక్కగల బంగారు, వెండి ఆభరణాలను ఇతను తీసుకవెళుతుండేవాడు ఒక్కటి మినహా మిగిలిన అన్ని హత్యల అనంతరం రు 100 లోపు విలువగల

సాగర్ హైలెవెల్ కాల్వ త్రవ్వకానికి ఆందోళన

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమకాల్వ ద్వారా తెలంగాణా ప్రాంతానికి నిర్జీవంగా ఉన్న ఆయకట్టు మొత్తం సాగు నీరందక పోవడం కనుక కడుపుపాలయిన నల్లగొండ జిల్లా అభివృద్ధి కాదాలంటే దేవరకొండ తాలూకా పుటంగండివద్ద హైలెవెల్ కాల్వ త్రవ్వడం ద్వారా సుమారు 3 లక్షల ఎకరాలకు సాగు అవుతుందని ప్రభుత్వం తన కాల్వ త్రవ్వడం వలని వెంటనే చేపట్టుటకు జిల్లాలోని కాంగ్రెస్ మార్క్సిస్టు ఇతర పార్టీలు, ప్రజాసంఘాలు కట్టుబడి తీవ్ర ఆందోళన చేయాలని నల్లగొండ కమ్యూనిస్టు సమితి 3వ మహాసభ పిలుపునిచ్చింది

నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభ అక్టోబర్ 28 29 30 తేదీల్లో ఉదయగిరి పట్టణంలో శ్రీ నిమ్మల బాలరాజ్‌నగర్‌లో జరిగింది.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి రాజకీయ నివేదిక కార్యకలాపాలను గురించి రిపోర్టు యిచ్చారు.

నడికూడి నీలినగర్ రైల్వే లైను సత్వర నిర్మాణం ప్రారంభించాలని, జిల్లాలో వరి ప్రజల స్థావరాన్ని ప్రజాత్వం తర్వాతలు తెలుకోవాలని, భూ సంస్కరణల చట్టం అమలుజరపని భూస్వాముల మిగుల భూములను పేదలకు పంచాలని, కాస్కరం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని, కాస్కరం తెలంగాణ రైతులు మహాయిండియా కాస్కరం పేరుతో ఎగుమతి చేయాలని, వ్యవసాయ కార్మికుల వేతనాలను పెంచాలని, మిర్యాలగూడెం తాలూకాలో నిమ్నంగా పరిశ్రమ, జిల్లాలో పేద నిర్వాసితుల ఆధారంగా అయిల్, కట్టు ఫ్యాక్టరీలు నెలకొల్పాలని, నిత్య జీవితావసర వస్తువుల ధరలను తగ్గించాలని తీర్మానాలు చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది

మహాసభలో రాష్ట్రనాయకులు శ్రీ అచ్చుత్ల అప్పిరెడ్డి, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్, ఉభయ నాయకులు శ్రీ సుధాకరరెడ్డి సందేశాలు యిచ్చారు

88 మంది సభ్యులతో జిల్లా కమ్యూనిస్టు సమితి ఎన్నికైంది కార్యదర్శిగా శ్రీ కె రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు బి రామకర్మ యిం పరంజా మయ్య మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ తమ్మారెడ్డి డిమాండ్

దేవాదాయ ధర్మాదాయ భూములను కూడా భూగరిష్టపరిమితిలోకి తెచ్చి ప్రజాసమితుల ద్వారా భూ సంస్కరణల క్రమమలనుకు పెంటనే భూసుకోవాలని మహాసభముగింపు సందర్భంగా జరిగినబహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీతమ్మారెడ్డి డిమాండు చేస్తూ అని ప్రశ్నించారు

జనసంఘం పేరుపైన సంఘంకాదు అది ధనికుల జన సంఘం అని ఆయన విమర్శించారు

కమ్యూనిస్టులపేరుతో మార్క్సిస్టులమని, విప్లవకారులమని ప్రకటించుకుంటూ విప్లవం కారకు జత్కతకాదు, విప్లవం కారకు దిరిగే వారి ప్రధాన కర్తవ్యంగా మారిందని శ్రీ గౌడ్ విమర్శించారు

కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి కూడా ప్రసంగించారు.

బహిరంగసభకు శ్రీ ముత్యం ప్రకాశరావు అధ్యక్షత వహించారు

అంతకుముందు 3 వేల మందితో పట్టణంలో తిరగేరింపు జరిగింది

సభానంతరం ప్రజా నాట్యమండలి హైదరాబాద్ కాళ వారిచే సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి

దేవరకొండ తాలూకా

నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ 3 వ మహాసభ పాలెపల్లి గన్నెర్లపల్లి గ్రామంలో ప్రత్యేకంగాసమ్మేళనం పట్టణ కమ్యూనిస్టుపార్టీ 3 వ మహాసభ పిలుపు

సత్యనారాయణ ప్రసంగిస్తూ ప్రజలమ్యాన్ని డిమాండు చేశారు.

భూసంస్కరణల చట్టాన్ని అమలుపరచడానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుయిలా ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడంలేదు భూస్వాములందరూ అప్పటికే బినామీ బదలాయింపులు మొదలుపెట్టారు ప్రభుత్వ చట్టాలు కేవలం కాగితాలపైనే వుండిపోతున్నాయని శ్రీ తమ్మారెడ్డి విమర్శించారు.

దేవాదాయ ధర్మాదాయ భూములను భూరిపై పరిమితిలో చేర్చాలని, భూస్వాములుగా మారిన దేవుళ్ళ క్రింద 4 లక్షల 60 వేల ఎకరాలు రాష్ట్రం మొత్తంమీద వుందని ఆయన తెలిపారు

భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయడానికి అధికారులతో, జిల్లాలో కమిటీలు చేస్తున్నారు వీరు భూస్వాముల ప్రక్కన కాకుండా పేదవారి ప్రక్కన వుంటారని అనడం సత్యదూరం నిజంగా ఈ ప్రభుత్వం పేదవారికి సహాయం చేయాలని వుంటే, ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాలని శ్రీ తమ్మారెడ్డి చెప్పారు

దేశం నేడు ఎదుర్కొంటున్న ఆర్థిక దుస్థితికి ప్రధాన కారణం కేంద్రంలో కూర్చున్న అందిరాగాంధీ ప్రభుత్వమని ఆయన విమర్శించారు

మితవాద అభివృద్ధి నిరోధకులు ఎత్తు గడలను, అణుప్రకాశ ఉక్కుమనిషి ప్రస్తావిస్తూ ఊడిపోయిన నాగబుసుకుంటలను తలనే పంపూర్ణ నిష్ప్రభం చేసిన విప్లవ ప్రతిఘటనకానికి నా తిగడుతున్నారని అన్నారు.

రాజబహదూర్ గౌడ్

రాష్ట్రకమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ దక్షిణకారత సాయుధ పోరాటం నిలిపివేసిన నడికూడి నీలినగర్ రైల్వే మార్గం సత్వరనిర్మాణానికి నల్లగొండజిల్లా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు

ఈ స

త్వరలో భారత్, బ్రిటిష్ సంయుక్త ఆర్థిక కమిటీ

లండన్ నవంబరు 2

ఈ సంవత్సరం ఆఖరులోగా భారత్ - బ్రిటిష్ సంయుక్త ఆర్థిక కమిటీని ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది

సంయుక్త కమిటీ లక్ష్యాలు, పరిధికి సంబంధించి ఉభయ ప్రభుత్వాలు గత కొద్ది కాలంగా సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి

భారత వాణిజ్యమంత్రి శ్రీ జగజీవన్ రామ్ యిటీవల లండన్ వెళ్ళిన సందర్భంగా జాయింట్ కమిటీ ఏర్పాటును ప్రతిపాదించారు

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శుల పేర్లు నేడే ప్రకటన

బొంబాయి, నవంబరు 1

ఎ. ఐ. సి. సి. నలుగురు ప్రధాన కార్యదర్శుల పేర్లు ఈ నెల 4 న ప్రకటించడం జరుగుతుందని అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా నిన్న ఇక్కడి వెళ్లడించారు

మహారాష్ట్రకు చెందిన పద్నాలుగుమంది ఒక ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవడం జరగవచ్చునని సూచించారు

వందల సంఖ్యలో పశువుల మృతి

ముకల్మా (అస్సామ్) నవంబర్ 2

కరువుకుగురైన కాంరూప్ జిల్లా గ్రామాల్లో నిర్ధారణ కాని ఒక అంటు వ్యాధి పశువులను సోకి వందల సంఖ్యలో ఎద్దులు చనిపోయాయి

ఇంతవరకు పశువుల డాక్టర్లు ఆ వ్యాధిని గురించి నిర్ధారణ చేయడంగాని చికిత్స చేయడానికిగాని ఎట్టి చర్యలు తీసుకోలేదని ఆ గ్రామాల పెద్దలు తెలియచేశారు

శ్రీ తిరుమల ఎంటర్ ప్రైసెస్

PHONE 61742

నూతన డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ ప్రారంభోత్సవ సందర్భంలో అందరికి మా శుభాభినందనాలు!

మారాబోవు ఈస్ట్‌మన్ కలర్ చిత్రాలు!

విక్రమ్ జీత్ ఫిలింస్
ప్రతిజ్ఞ
ధర్మేంద్ర, హేమమాలిని, అజిత్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: దులాల్ గుహ

ఫార్చ్యూన్ ఫిలింస్ ఇంటర్నేషనల్
డార్లింగ్ డార్లింగ్
దేవానంద్, జీనత్ అమన్
సంగీతం: RD బర్మన్
దర్శకత్వం: గోగి ఆనంద్

కేర్ఫ్రీ ఫిలింస్
హరామ్‌ఖోర్
వినోద్ మెహ్రా, రేహానా సుల్తాన్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: నరేష్ సైగల్

రాజ్ ఫిలింస్
సీదా సాదా
వినోద్ మెహ్రా, రీనా చంపావర్కర్, మెహమూద్
సంగీతం: RD బర్మన్
దర్శకత్వం: పి. రామనాథన్

KPK మూవీస్
చోరీ చోరీ
సంజయ్, సోరాబ్ రాధా
బిందు మరియు జితేంద్ర, సిమి
శశికపూర్, శత్రుఘ్న సిన్హా
సంగీతం: శంకర్ జైకిషన్

రాజ్ లక్ష్మి ఫిలింస్
ప్రొడక్షన్ నెం 1
దేవానంద్, రేఖా
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: రాకుమార్ లక్ష్మి

బుకింగుకు సిద్ధంగా వున్న హిందీ చిత్రాలు!...

దో ఫూల్
ఏక్ ముర్గీ ఆస్ మాస్
గులాంబ్ గంబోడ్ షా
గరమ్ మసాలా

సుభాహో షామ్
మెహబూబ్ కి మెహందీ
డబుల్ క్రాస్
బ్లాక్ మెయిల్
ఏక్ పహేలీ

బుకింగుకు సిద్ధంగా వున్న బ్రహ్మాండమైన ఇంగ్లీషు చిత్రాలు!

కమెండోస్
కాటో నైన్ టెయిల్స్
ది ఫ్రెంచ్ కనెక్షన్
కోర్డ్ స్నెట్
కాంపెనీ రోక్
మిషన్ టు బాల్
లిటర్నీ ఆఫ్ రింగో
రెడ్ సన్
ఐ విట్ నెస్

SRI TIRUMALA ENTERPRISES GANDHINAGAR VIJAYAWADA-3

SUVARNA BOBBY

రేడియో

మంగళవారం - నవంబరు 5
శక 1896 కార్తీక 14

హైదరాబాద్ - (ఎ)

40.4 మీ (7140 కి.హెర్ట్జ్)

6 00 వందేమాతరం: 6 02 మంగళధ్వని కార్యక్రమ వివరణ: 6 10 భక్తిరంజని: హనుమాన్ చాలీసా రమాపతి అష్టకం అధ్యాత్మ రామాయణ కీర్తనలు: 7 15 సంగీత శిక్షణ: 7 30 సంగీతసుధ: 7 45 చిత్రసీమ, రాధమ్మపెళ్ళి జయభేరి, పవిత్ర హృదయాలు శారద: 11 45 ఉన్నత పాఠశాలకు సాంఘికశాస్త్రపాఠము 9వతరగతికి: 12 00 కదిరి అర్ రంగన్న, నాదస్వరం: 1 10 చిత్రసీమ తందన, బాలభారతం, అందరూదొంగలే ఆరాధన: 2 10 హైస్కూళ్ళకు ఇంగ్లీషుపాఠము: 5 30 కదిరి అర్ రంగన్న, నాదస్వరం: 7 45 అభిప్రాయ వేదిక: 8.00 నాటిక: 8 30 కదిరి అర్ రంగన్న నాదస్వరం: 8 45 సంగీత సుధ, భూపాలంగళం సిస్టర్స్: 10 00 ఎస్ వి పార్థసారథి గాత్రం 11 00 ఎస్ రమణి, వేణువు: 12 00 ప్రసారవమాప్తి

విజయవాడ

857.1 మీ (1380 కి.హెర్ట్జ్)

6 00 వందేమాతరం: 6.05 భక్తిరంజని: ధేళభక్తి గేయం, త్యాగరాజ, రామదాస కీర్తనలు, ఆంజనేయ స్తుతి: 7.15 సంగీత శిక్షణ: భక్తి ఫిల్మ్ గేయాలు, భక్తప్రహ్లాద భక్తపోతన, బందరాముడు: 8 20 చివుకుల శ్రీరామమూర్తి వయోలిన్: 11.45 ఉన్నత పాఠశాలలకు (హై రిలే): 12 05 చివుకుల శ్రీరామమూర్తి వయోలిన్ 2.10 హైస్కూళ్ళకు: 7.40 యువవాణి: 8 00 నాటిక (హై రిలే): 8 45 ఉస్తాద్ బడే గులామ్ ఖాన్: 10 00 ఎస్ వి పార్థసారథి గాత్రం: 11.00 ఎస్. రమణి, వేణువు: 12 00 ప్రసార వమాప్తి



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

హనీబీ బ్రాంది చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి



హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెర్ బర్ట్ సన్స్ లిమిటెడ్
తాతర్ చేయువారు మేసర్స్ పెర్ డ్మింక్

నవంబరు 15 విడుదల!

నోరులేని మూగజీవి గోమాతలక్ష్మి అద్భుత చర్యలు!
తెలుగుసినిమా చరిత్రలో
నభూతో, నభవిష్యతే!



మమతా కంబైన్స్
పల్లె పడుచు
నిర్మాత వాసిరాజు ప్రకాశం దర్శకత్వం. కె. సత్యం
సంగీతం ఎస్. రాజేశ్వరరావు రచన బొల్లిముంత శివరామకృష్ణ
బాయి థామస్ ఆర్ట్ కళాధర్ కాస్ట్యూమ్స్ సుబ్బారావు మేకప్ అప్పారావు నిర్మాణ ఆర్. టి. మూర్తి ప్రొడక్షన్ కంట్రోలర్ చంద్రమౌళి

వీజీ రైట్స్
కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలు
భానుపిక్చర్స్ (తాడేపల్లిగూడెం)
తూర్పుగోదావరి జిల్లా
శ్రీ వెంకటరమణా పిక్చర్స్
నిజాం రవికృష్ణ ఫిలింస్
అత్తూరు జిల్లా విజయశ్రీ పిక్చర్స్
నెల్లూరు శ్రీ వెంకటరమణా మూవీస్
ఒరిస్సా సత్యా ఫిలింస్
నైజాం ఆంధ్రలోయితరజిల్లాలు
రాజశ్రీ రిలీజ్

విశాలాంధ్ర నిర్మాణసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: కె. రామకోటారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004R No. 1138/57.